



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 11


# నిధులను ఆపే అధికారం.. ఏ ఒక్క ఎమ్మెల్యేకు లేదు..!

- సర్పంచ్‌లపై బెదిరిపులకు దిగిన జడ్చర్ల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి
- ఆయనకున్న ఎమ్మెల్యే అర్హతను రద్దు చేయాలి
- మైనింగ్, స్టాంప్ డ్యూటీ ఫీజులను జీపీలకే అప్పగించాలి
- జిల్లాకు రావాల్సిన రూ. 545 కోట్ల మైనింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి
- సర్పంచ్‌ల చైతన్య సదస్సులో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 10) : సర్పంచ్‌లను చంపుతామని బెదిరింపులకు దిగిన జడ్చర్ల ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలని, అయనకున్న ఎమ్మెల్యే అర్హతను రద్దు చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్, రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్పంచ్‌ల చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జడ్చర్ల ఎమ్మెల్యేపై ఆయన మండి పడ్డారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సర్పంచ్‌లను చంపుతామంటే భయపడేందుకు సర్పంచ్‌లేమి పరికివాళ్లు కాదన్నారు. క్షేత్ర స్థాయిలో అనేక కష్టనష్టాలకోర్చి ప్రజల మన్నలను పొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను భయపెట్టాలని చూస్తే తాము చూస్తు ఊరుకోబోమని హెచ్చరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే తన దొర అహంకరాన్ని తగ్గించుకోవాలని హితవులు పలికారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నేరుగా నిధులను విడుల చేస్తాయని, ఇందులో ఎమ్మెల్యేల ప్రమేయం ఏమాత్రం ఉండదని చెప్పారు. ఎమ్మెల్యేలలకు నిధులకు అసలు సంబంధమే లేదన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతో సేవ

మిగతా 2లో

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఎవరు..?



- అధ్యక్ష పదవి కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు
- మండల అధ్యక్ష పదవి ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠ

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : మంచాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఎన్నికపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. మరికొన్ని రోజుల్లోనే మంచాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎవరు అనే సస్పెన్స్ వీడనున్నట్లు స్థానికులు భావిస్తున్నారు. ఇటీవలే నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లు ప్రమాణ స్వీకార మహోత్సవాలను నిర్వహించుకొని తమ పాలకవర్గంతో తొలి సమావేశాలు సైతం ఏర్పాటు చేసి గ్రామ సమస్యలను తెలుసుకొని, పరిష్కారం చేస్తున్నారు. మండలంలో 23 గ్రామపంచాయతీలలో అధిక గ్రామాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడంతో, ఆ పార్టీ నుండి గెలిచిన వారే సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా కొనసాగుతారనే చర్చ మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షున్ని ఎన్నిక చేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులంతా

మిగతా 2లో

## భారతదేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానంద

- పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- ముజాహిద్ పూర్ లో ఘనంగా వివేకానంద విగ్రహ ఆవిష్కరణ



2 లో

# సర్కారు సంక్రాంత్రి నిధుల సంబురం...



- నియోజకవర్గ పల్లెల అభివృద్ధికి రూ. 10కోట్ల నిధులు మంజూరు..
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...
- హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచులు..

షాద్‌నగర్ , మేజర్‌న్యూస్( జనవరి 10): తెలంగాణ సర్కారు పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమ ప్రగతికి నిధులు మంజూరు చేసి ముందస్తు సంక్రాంత్రి సంబురాన్ని తెచ్చింది. షాద్‌నగర్ నియోజకర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. 10కోట్లు మంజూరు చేసినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సర్పంచులను ప్రోత్సహించేందుకు మరోసారి నియోజకవర్గానికి

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
ఆదివారం
11 జనవరి 2026

# భారతదేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానంద






**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (జనవరి 10):** భారతదేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్‌రావు, వక్త రాఘవేందర్ పేర్కొన్నారు. శనివారం కుల్క చర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్‌లో నేటి యువతరానికి ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతకు స్ఫూర్తిదాయకులు, మార్గదర్శకులు స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటి యువతలో దేశభక్తిని, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనాల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారు. స్వామి వివేకానందా అంటే పేరు కాదని ఈ దేశ యువతలో ఆత్మస్థైర్యాన్ని, దేశభక్తిని వెలికి తీసే ఒక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, కాటన్ పల్లి అంజిలయ్య, జానకిరామ్ చౌహన్, కుల్కచర్ల సర్పంచ్ వార్వాల అంజయ్య, బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్, పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు ముదిరాజ్, మండల నాయకులు భీమయ్య, బిచ్చన్న, మోనాచారి, నరేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# కీసరగుట్టలో నమః శివాయ పంచాక్షరి మంత్ర జపం

### వెయ్యేళ్ల చారిత్రక ఘట్టానికి స్మరణగా శివాలయాల్లో కార్యక్రమం

**మేడ్చల్ డెస్క్,మేజర్ న్యూస్,(జనవరి10):** భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తెలంగాణలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నమః శివాయ పంచాక్షరి మంత్ర జప కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అన్ని శివాలయాల్లో ఒకే సమయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీస్తుశకం 1026వ సంవత్సరంలో మహమ్మద్ గజని భారత్‌పై 17 సార్లు దండయాత్రలు చేసి దేశ సంపదను దోచుకొని, సోమనాథ దేవాలయంపై దాడి చేసి ఆలయ సంపదను లూటీ చేశాడని గుర్తు చేశారు. ఆ చారిత్రక ఘటనకు నేటికి వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నమః శివాయ పంచాక్షరి మంత్ర జప కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వెంకటేష్ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి, రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, భాజపా మండల అధ్యక్షుడు కోలా బాల్ రాజు పాల్గొన్నారు. అలాగే గోవర్ధన్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మెట్టు కృష్ణ యాదవ్, చిందం నాగేష్, బిజ్జ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, కిషోర్, అబ్రబోయిన జంగాలు, సత్యనారాయణ ముదిరాజ్, గోసుల శ్రీనివాస్, కోల మలేష్ యాదవ్, పండుగ మురళి, చంద్రమౌళి, బర్లపాటి ఆంజనేయులు, రవీందర్ యాదవ్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, కోల





శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి కీసర మండలానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్ర జపంలో పాల్గొనగా, కార్యక్రమం భక్తి వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగింది.

# సర్కారు సంక్రాంత్రి నిధుల సంబురం...

**మొదటిపేజీ తరువాయి...**

నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రతి చిన్న గ్రామ పంచాయతీకి 5లక్షలు పెద్ద పంచాయతీకి 10లక్షలు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా పల్లెల్లో రోడ్లు లేని గ్రామాలకు ప్రయాణ సౌకర్యాలను మెరుగు పరిచేందుకు తొలి విడతగా మంజూరు చేసినట్లు వివరించారు. ఫరూఖ్‌నగర్, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, నందిగామ, కొత్తూరు మండలాలకు అభివృద్ధి నిదులు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, పల్లెల ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.

**నిధులు ఇలా...**

ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామం నుంచి వెంకట్‌రెడ్డిపల్లి గ్రామం వరకు నూతనంగా 2.75కోట్లలతో బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టనున్నాట్లు తెలిపారు. కొందూర్గు మండలం గుంజల్‌పహాడ్ నుంచి చౌడాపూర్ వరకు రెండు కోట్ల 52లక్షలతో బీటీరోడ్డు, తంగెళ్లపల్లి నుంచి చించోడ్ వరకు 50లక్షలతో బీటీరోడ్డు, సోమావారం పాడు నుంచి అయ్యవారిపల్లి వరకు 54లక్షలతో బిటీ రోడ్డు, జిల్లేడుచౌదరిగూడెం మండలం పద్మారం నుంచి బోయగూడ వరకు 1.43కోట్లతో బిటీ రోడ్డు, చౌదరిగూడెం నుంచి వీరన్నపేట్ వరకు 10లక్షలతో రోడ్డు నిర్మాణం, కేశంపేట మండలం కాకునూరు నుంచి బయ్యన్నగడ్డ వరకు 12లతో రోడ్డు పనులు, రామేశ్వరం రోడ్డుకు 66లక్షలు, కోత్తూరు మండలం గూడూరు నుండి పెద్దగుట్టతండ రోడ్డుకు 18లక్షలు, నందిగామ మండలం వీర్లపల్లి ప్రభుత్వ భవన నిర్మాణానికి 36లక్షలు మంజూరు చేసినట్లు తె లిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధిలు తెచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఎవరు..?

**మొదటిపేజీ తరువాయి...**

సమాయత్తం అవుతున్నారు. సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నిక కావాలని ఆసక్తి గల పలువురు సర్పంచ్‌లు ఇదివరకే అగ్రశ్రేణి నాయకుల వద్ద తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం గెలిచిన సర్పంచుల్లో సమస్యలపై సమర్ధవంతంగా పనిచేసే లక్షణాలు కలిగి, అంకిత భావంతో పనిచేసే వారిని అధ్యక్ష పదవి వరించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏది ఏమైనా మరికొన్ని రోజుల్లోనే సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎవరనే సందేహం వీడనుంది.

## నిధులను ఆపే అధికారం.. ఏ ఒక్క ఎమ్మెల్యేకు లేదు..!





**మొదటిపేజీ తరువాయి...**

చేస్తున్న సర్పంచ్‌ల గౌరవ వేతనాన్ని రూ. 25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ అభివృద్ధి చెందినప్పటికీ.. సరిపడు నిధులు లేక గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్టాంపు డ్యూటీ సహా మైనింగ్ రాయల్టీ ఫీజులను పంచాయతీలకే అప్పగించాలని, ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు బకాయిపడిన రూ.545 కోట్ల మైనింగ్ నిధులను వెంటనే ఆయా పంచాయతీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు ప్రతి పంచాయతీకి రూ.50 లక్షల బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, ఉపాధ్యక్షుడు పి. అశోక్‌రావు, ఎంపీపీల సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోతంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు కమలాకర్‌గౌడ్, ఎం. వెంకట్, ర్యాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10) : సంక్రాంతి పండగ ప్రాధాన్యతను చాటిచెప్పే విధంగా, మహిళల్లో పండగ ఉత్సాహాన్ని నింపే లక్ష్యంతో గత 10 సంవత్సరాలుగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడలో శనివారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బోయపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన పండగ సంక్రాంతి అని, సంప్రదాయాలను కాపాడేలా ఇటువంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. పోటీల్లో మొత్తం 120 మంది మహిళలు పాల్గొనగా, శిరీష మొదటి స్థానం సాధించి రూ.5,000 నగదు బహుమతి, లావణ్య రెండో స్థానం సాధించి రూ.3,000, సంధ్య మూడో స్థానం సాధించి రూ.2,000, నాగమణి నాలుగో స్థానం సాధించి రూ.1,000 నగదు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలుగా నానావత్ జితేందర్ నాయక్, కె.ఎం. రెడ్డి, నగదు బహుమతి దాత సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నల్లవెల్లి లక్ష్మీ, ఆకిటి శైలజ బాల్ రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వీ రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత స్వామి, సుర్వి సుధాలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, పోలగోని రాజేష్ గౌడ్, సామల సందీప్ రెడ్డి, బైరా ఐలయ్య, మోటుపల్లి శ్రీనివాస్, పయ్యావుల లక్ష్మీ, సామల కొండల్ రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, నల్లవెల్లి రమేష్, బాలగోని శంకర్ గౌడ్, సంతోష్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కొమ్ముల ప్రశాంత్, తిలక్ నాయక్, లోకేష్ రెడ్డి, మహేందర్ నాయక్, రాధారం యాదగిరి, శ్రీకాంత్, అయోధ్య, శాండీ గౌడ్, లక్ష్మారెడ్డి, రామానందం తదితరులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సీఐ శ్రీనాథ్‌ను కలిసిన ఫోటో వీడియో గ్రాఫర్‌ల అసోషియేషన్ సభ్యులు




శామీర్ పేట మేజర్ న్యూస్, (జనవరి 10)ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉమ్మడి శామీర్ పేట్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల కమిటీ సభ్యులు, అధ్యక్షుడు మామిండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటికి ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం అధ్యక్షుడు మామిండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి శామీర్ పేట మండల కేంద్రంలో సుమారు 100 మంది కుటుంబాలు ఫోటో స్టూడియోలను జీవనాధరంగా పెట్టుకుని ఉపాధి పొందుతున్నామని తెలిపారు. లక్షల రూపాయలతో విలువైన కెమెరాలు కొనుగోలు చేసి క్వాలిటీ కెమెరాలతో ఫోటోలు తీస్తూ,వినియోగదారులకు తక్కువ ధరలకు అందిస్తున్నామని అన్నారు. కాగా ఇటీవల పలు జిరాక్స్, కిరాణా షాపుల్లో మొబైల్ ఫోన్ ద్వార పాస్ ఫోటోలు, ఫుల్ ఫోటోలు తీస్తు ప్రింట్ కూడ ఇస్తున్నారని ఆవేదన చెందారు. వాటిని నియంత్రించడానికిమున్సిపల్ అధికారులు, పోలీసులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనకాల లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి సాయిబాబాగౌడ్, సహాయ కార్యదర్శి గుండ్లపల్లి నర్సింహా గౌడ్, కోశాధికారి కమాటి రాజు, ముఖ్య సలహాదారులు అర్విన ప్రసాద్ కట్ట, నక్క మహేందర్ గౌడ్, వల్లపు మహేష్ పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ అధ్యక్షులు శివశంకర్...

▶▶ విద్యార్థుల సమస్యల పరిష్కరం కోసం నిరంతరం పోరాటం చేస్తాం ▶▶ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 10)ఃఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ అధ్యక్షునిగా శివశంకర్‌ను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ తెలిపారు. శనివారం పరిగి డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కార్యదర్శిగా కలీం,గర్ల్స్ కన్వీనర్‌గా శిరిష,కో కన్వీనర్‌గా సంధ్యారాణితో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూల్స్‌లో , జూనియర్ కాలేజీల్లో డిగ్రీ కాలేజీల్లో కనీస సౌకర్యాలు లేవని,ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో పలుమార్లు సంబంధిత అధికారులు వినతిపత్రాలు అందజేసిన ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యపు దోరణిని అవలంభిస్తుందని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా నుంచి సీఎం,స్పీకర్ ఉన్న వికారాబాద్ జిల్లాలో ఉన్న విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు. పరిగి డివిజన్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల కొత్త భవనాలను నిర్మించాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఊరి నుంచి పరిగి ప్రదేశానికి రావడానికి ఇప్పటికే సమయానికి బస్సులు రాక కష్టాలు పడుతుంటే ఈ మద్యకాలంలో కొన్ని గ్రామాలకు బస్సులు రావడమే ఆపేసిందని,ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్ని సార్లు డిపో మేనేజర్‌కు వినతి ఇచ్చిన దానిని పట్టించుకొని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోనీ, అంజలి,కరుణశ్రీ,మనుష, విశాల్, ప్రకాష్ ఇర్ఫాన్ఖాన్, రాజేష్, జశ్వంత్, నందుచారీ, భానుప్రకాష్, సుమీర్ పాల్గొన్నారు.

# 12న శామీర్‌పేటలో జాబ్‌మేళా

★ నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం : జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన శామీర్‌పేటలో ప్రైవేట్ రంగ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్‌మేళా ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శామీర్‌పేట గ్రామ పంచాయతీ భవనంలో (శామీర్‌పేట పోస్టాఫీస్ సమీపంలో) జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళాలో కామేట్ స్టాఫింగ్, కేర్ ఆఫ్ సర్వీసెస్, అపోలో ఫార్మా, నేలంద్ లాబొరేటరీస్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. చదువులేని వారు, ఎస్ఎస్‌సీ, డి/బి/ఎం. ఫార్మసీ, ఎం.బి.ఎ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని వెల్లడించారు. ఫార్మాసిస్ట్, స్టోర్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ మేనేజర్, అకౌంటెంట్, హెచ్‌ఆర్, ఎంఐఎస్, డేటా అనలిస్ట్, కేర్‌టేకర్ తదితర పోస్టులకు ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,000 నుంచి రూ.30,000 వరకు వేతనం (కొన్ని పోస్టులకు అధిక ప్యాకేజీలు) చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత, ఫ్రెషర్స్, అనుభవం కలిగిన అభ్యర్థులు బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుతో జాబ్‌మేళాకు హాజరుకావాలని ఆమె సూచించారు. అదనపు సమాచారం కోసం సెల్ నంబర్లు: 7386809422, 9866465024, 6300203749, 7794987070, 8247656356.

# తెలంగాణకు మకుటాయమానం కీసరగుట్ట వేద విజ్ఞానపీఠం..

★ ఘనంగా శ్రీ వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠం 26వ దీక్షాంత సమారోహం



మేడ్చల్ డెస్క్, మేజర్ న్యూస్(జనవరి,10): తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలకే గర్వకారణంగా నిలుస్తున్న కీసరగుట్ట శ్రీ వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠం వేదవిద్యా పరిరక్షణలో విశిష్ట స్థానం సంపాదించుకున్నదని పండితులు ప్రశంసించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు పరిపాలనలో కీసరగుట్టలో నిర్వహించబడుతున్న ఈ వేదవిజ్ఞానపీఠంలో విద్యనభ్యసించిన విద్యార్థులు సుప్రసిద్ధ పండితులుగా దేశవ్యాప్తంగా ఖ్యాతి గడిస్తూ, సంస్థ కీర్తిని ఇనుమడింపజేస్తున్నారని పేర్కొన్నారు. వేదవిజ్ఞానపీఠంలో 26వ దీక్షాంత సమారోహం శనివారం ప్రధానాచార్యులు గూడా శ్రీనివాసశర్మ అవధాని నిర్వహణలో శాస్త్రోక్తంగా, ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసిన 15 మంది విద్యార్థులకు జయపత్రికలు, ప్రోత్సాహక స్వర్ణ రజత పతకాలు, నగదు బహుమతులు అందజేశారు. సభలో డా. మద్దులపల్లి దత్తాత్రేయశా, దెందుకూరి రామచంద్ర సోమయాజి, కేదారనాథ ఘనపాఠి తదితర ప్రముఖ వేదపండితులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. వేదవిద్య ద్వారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ జరుగుతుందని, ఇలాంటి విద్యాసంస్థలు కాలానుగుణంగా సమాజానికి దీపస్తంభాలుగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధికారులు, తి.తి.దే. ఇంజినీరింగ్ విభాగం ఏఈవో చలమా నాయక్, సతీష్ రాజు, కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ టి. వెంకటేశ్ శర్మ, కార్యనిర్వహణాధికారి సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదాధ్యయనానికి కేంద్రబిందువుగా నిలుస్తున్న కీసరగుట్ట వేదవిజ్ఞానపీఠం భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతమైన వేదపండితులను సమాజానికి అందించాలని వక్తలు ఆకాంక్షించారు.



ఎదులాబాద్ లో సంక్రాంతి పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మేడ్చల్, మేజర్ న్యూస్(జనవరి, 10):

# మున్సిపల్ ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 10) త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు ఆమనగల్లు పట్టణంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆమనగల్లు మునిసిపాలిటీ కి జరగబోయే రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ అయిన బ్రిలియంట్ పాఠశాలను శనివారం కమిషనర్ శంకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకన్న, ఇంచార్జీ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 10): చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేపిఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కొందుర్గు మండలం క్రీడలకు కేంద్రంగా మారుతుందని, ప్రతి సంవత్సరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లను నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని, ఈ సందర్భంగా ఆయా టోర్నమెంట్ల నిర్వాహకులను అభినందించారు. కొందుర్గు మండల కేంద్రంలో స్టేడియం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు రాగానే, వెంటనే షాద్‌నగర్, కొందుర్గులలో స్టేడియంలు మంజూరు చేయించడం జరిగిందని, షాద్‌నగర్ పట్టణంలో స్టేడియం పనులు పూర్తి అవుతున్నాయని, కొందుర్గులో కూడా స్టేడియం నిర్మాణం కోసం భూమి ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని, స్టేడియం కోసం అన్ని పార్టీల వారు సహకరించారని అన్నారు. రాజకీయాలలో పదవులు వచ్చాకా, ప్రజలకు అణిగిమణిగి ఉండాలని, ఎన్నికల వరకే రాజకీయాలని, గెలిచిన తరువాత పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. కొందుర్గు మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికొన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని కోరారని, ఒకే సంవత్సరంలో 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ కాదని, ప్రతి సంవత్సరం ఒక తరగతి చొప్పున 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ అవుతుందని, కొందుర్గు సర్పంచ్ కొన్ని పనులు కావాలని అడిగారని, గ్రామ సభ పెట్టుకొని చర్చించి, నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారని, ఈ విషయం గురించి ఒక వినతి పత్రాన్ని అందజేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ...క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అన్నారు. కార్యక్రమంలో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉపసర్పంచ్ సి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏ కృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు దామోదర్‌రెడ్డి, కెకె కృష్ణ, రాజేష్ పటేల్,కావలి యాదయ్య, పురుషోత్తంరెడ్డి, రామకృష్ణ, కె రాములు గౌడ్, బి నరేందర్, ఆర్ సుందర్, సి కృష్ణయ్య, రాయికంటి రామస్వామి, జి జగదీశ్వర్‌గౌడ్, జిబి కృష్ణ, ముత్యాలు, జి విజయ్‌కుమార్, ప్రశాంత్ గౌడ్, రఘునాథ్‌గౌడ్, చిన్నరాజు గౌడ్, కె రవికుమార్, కె ప్రవీణ్, కె నరేష్, జె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు రోడ్డు సమస్య పరిష్కరించాలి

★ తెలంగాణా రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కలిసిన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణయాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 10): మహేశ్వర మండల కేంద్రం నుంచి తుమ్మలూరు గేట్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యను పరిష్కరించాలని శనివారం గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి మర్యాదపూర్వకంగా కలసి వివరించారు. అసంపూర్ణంగా ఉన్న ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయిందని, వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర దుమ్ము వల్ల ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.గ్రామ ప్రజల సమస్యను అర్థం చేసుకున్న చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సంక్రాంతి పండగ అనంతరం పెండింగ్ రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.గ్రామ సర్పంచ్ గా గెలిచిన రోజు నుంచే వివిధ అభివృద్ధి చేపడుతూ, ఇప్పుడు జటిలమైన రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణయాదవ్ కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 10) ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బస్తి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో త్రాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, పారిశుద్ధ్యం సమస్యల తో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వివరించారు. అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని వివరించారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి త్వరలో జరగనున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు ను సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు చేపట్టలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు గుత్తి బాలస్వామి, ఏంగలి రఘు, కమటం వెంకటయ్య, సురమల్ల సుభాష్, గుమ్మకొండ రాజు, డేరంగుల వెంకటేష్, శివకుమార్, సైదులు గౌడ్, నాగిల్ల జగన్, యనుమల రమేష్, లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్, వరికుప్పల గణేష్, వసుపుల రంజిత్, యాదగిరి, శ్రీరాములు, యాదయ్య, ముజాహిద్, లలితమ్మ, విమలమ్మ, కాజా, కుర్షిత్ బేగం, అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ముగ్గుల పోటీలు, సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా స్కూల్ చైర్మెన్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ.... సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటి తరానికి తెలుపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన పండగల గొప్పతనం చిన్నారులకు తెలియజేయడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. చిన్నారులు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులు, కైట్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో భోగి మంటలు, గొబ్బెమ్మలు, ముగ్గులు వేసి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్సింలుగౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



# ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్‌గా రతన్‌సింగ్

## – సత్కరించిన గిరిజన నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10): మాడ్గుల మండలకేంద్రంలోని 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజనీర్‌గా మండల పరిధిలోని పల్గుతాండ గ్రామపంచాయతి పడమటితాండకు చెందిన జఠావత్ రతన్‌సింగ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు పడమటితాండకు చెందిన మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్, పల్గుతాండ మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, కాంగ్రెస్ నాయకులు మేరావత్ రవినాయక్, చింతపల్లి మండలానికి చెందిన గిరిజన సంఘం నాయకులు రాజేష్‌నాయక్‌లు సబ్ ఇంజనీర్ రతన్‌సింగ్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం పూర్తిచేసిన రతన్‌సింగ్ విద్యుత్‌శాఖలో సబ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా వుందన్నారు. రతన్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన విద్యార్థులంతా విద్యాభ్యాసం చేసి ఉన్నతస్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి..

**రూ.2 కోట్ల 30 లక్షలతో మండలంలోని ప్రతి గ్రామానికి మహిళా సమైక్య భవనాలు**

**డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 10):కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా సమైక్య భవనాలు ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలానికి రూ. 2కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు వడ్డీ లేని రుణాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. గడచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, పిరంపల్లి సర్పంచ్ వెంకటయ్య, మండల నాయకులు జలీల్, రమేష్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

# సోమనాథ్ ఆలయం భారత సంస్కృతి, ధర్మబలం, ఆత్మగౌరవానికి ప్రతీక

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సధానంద రెడ్డి**

**వికారాబాద్ లో 'సోమనాథ్ స్వాభిమాన్' ప్రత్యేక పూజలు....**

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 10):వికారాబాద్ మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, సోమనాథ్ ఆలయంపై 1025లో జరిగిన దాడికి 2026 నాటికి 1000 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భం, అలాగే 1951లో డా. బాబు రాజేంద్రప్రసాద్ గారి చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో 'సోమనాథ్ స్వాభిమాన్' పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వికారాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...., సోమనాథ్ ఆలయం భారత సంస్కృతి, ధర్మబలం, ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రారంభించిన 'సహస్ర సంకల్ప యాత్ర' దేశవ్యాప్తంగా ఈ చారిత్రక సందర్భానికి మరింత ప్రాధాన్యం చేకూరుస్తోందని అన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో బీజేపీ నాయకులు ప్రశాంత్, సురేందర్ రెడ్డి, రామస్వామి, సంతోష్, రాజు, నర్సింలు, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్రాంతి సంబరాలతో కళకళలాడిన శ్రీ చైతన్య పాఠశాల



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 10): తెలుగు ప్రజల అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అయిన సంక్రాంతిని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, మేడ్చల్ ఐపీఎల్?ఐసీ లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సమిష్టిగా పాల్గొన్న ఈ వేడుకలు సంప్రదాయం, సంస్కృతి, విద్యల సమన్వయానికి అద్దం పట్టాయి. ఈ కార్యక్రమానికి ఏజీఎం జి.వి. రమణ రావు, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి, పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, డీన్ సురేష్, కో?ఐపీఎల్ ఇన్‌చార్జ్ శ్రావణ్‌తో పాటు అన్ని తరగతుల ఉపాధ్యాయులు హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమం

## సంప్రదాయం- సంస్కృతి విద్యకు అద్దం పట్టిన వేడుకలు

సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వెలిగించడంతో ప్రారంభమైంది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంక్రాంతి పండుగ యొక్క సాంస్కృతిక వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించారు. అనంతరం నిర్వహించిన రంగురంగుల ముగ్గుల పోటీలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ప్రతి ముగ్గులో భారతీయ సంస్కృతి, గ్రామీణ జీవనశైలి, పండుగ ఆచారాలు స్పష్టంగా ప్రతిఫలించాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, హాస్యభరిత నాటికలు, భావగర్భిత పాటలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించి అందరి మన్ననలు పొందాయి. విద్యతో పాటు క్రీడలు, కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శ్రీ చైతన్య పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# పండగలతో గ్రామాలలో ఐక్యత.....

**కుత్బుల్లాపూర్ సర్పంచ్ సరితా శ్రీకాంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ జాతర**



పూడూర్ మేజర్ న్యూస్,(డిసెంబర్ 10):పూడూరు మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఎల్లమ్మ జాతర మహోత్సవాన్ని సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.డప్పుల దరువులతో పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.అమ్మవారి జాతరను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ సరితా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..మాతంగి చెప్పిన భవిష్యవాణిని తూచా తప్పకుండా పాటిస్తానని అన్నారు. అమ్మవారి జాతర మహోత్సవానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మల్లేశం,శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ హారీఫ్ ఖాన్,ఉపసర్పంచ్ పైలయ్య, చెన్నయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి హిల్స్ కాలనీలో ముగ్గుల పోటీలు..

★ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్(జనవరి 10):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మేడిపల్లి సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళ లు పెద్ద ఎత్తున ఉత్సహం గా పాల్గొని ముగ్గులు వేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి నళిని, రెండవ బహుమతి ప్రీతి, మూడవ బహుమతి రవలి,నాల్గవ బహుమతి అరుణ కు, ముగ్గుల పోటిల్లో పాల్గొన్నా మహిళలందరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షకార్యదర్శులు మధుసూదన్, మోహన్ రెడ్డి అశోసియేషన్ సభ్యులు డివిజన్ నాయకులు, మహిళలు యువతులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివివేకానంద జయంతి వేడుకలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 10): కొడంగల్ పట్టణంలోని గాయత్రి ఉన్నత పాఠశాలలో శనివారం స్వామివివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కొడంగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, గాయత్రి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ అర్చన బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాము, అకాడమిక్ డైరెక్టర్ రంజిత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, దేశభక్తి, గేయాల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అదే విధంగా విద్యార్థి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ వివేకానందుని బోధనలు నేటి యువతకు దిక్సూచి లాంటివని, ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో కూడిన లక్ష్యాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి క్యాలెండర్ విడుదల

మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 10)ః కాకతీయ సేవా సమితి మనికొండ క్యాలెండర్ ఆవిష్కర కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాదెళ్ల బ్రహ్మం చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ సేవా సమితి గతంలో చేపట్టిన అనేక సేవా కార్యాక్రమాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచే పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, రాజేశ్, శ్రీనివాస్‌రావు, అంకమ్మచౌదరి, కమ్మసంఘం అధ్యక్షులు కమ్మ బ్రహ్మజీ, కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం... సర్పంచ్ గోపాల్‌రెడ్డి..

## అయ్యవారిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం...






ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 10 ) : ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఉరుకుల పరుగుల జీవనవిధానంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నామని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జి.గోపాల్‌రెడ్డి అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు వ్యాయామం, నడకను ప్రతి ఒక్కరూ విధిగా అలవర్చుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. శనివారం గ్రామంలో ఎబివీ ఆస్పత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసంధర్భంగా గ్రామ ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. ఆస్పత్రి యాజమాన్య డాక్టర్ ఆనంద్‌కుమార్ గ్రామ ప్రజలకు హెల్త్‌కార్డులను అందజేశారు. తక్కువ ఖర్చులతో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించిన సర్పంచ్ గోపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఏబివీ ఆస్పత్రిలో చికిత్స కోసం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను అందించడం పట్ల హర్సం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మునీర్, లేఖ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజస్ట్రేషను నమోదుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉషారాణి
- నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 10): పట్టదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం నుండి అమలు చేయబడుతున్న పథకాలకు లబ్దిపొందడానికి ప్రతి రైతు పార్మర్ రిజస్ట్రీ( రైతు రిజిస్ట్రేషన్ ) నమోదు అయ్యే విధంగా మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉషారాణి సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న పార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శనివారం మండలంలోని మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు, నేదునూరు పులిమామిడి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్న నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుతలో ముఖాముఖి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుండి రైతులకు అమలు చేయబడుతున్న పథకాల లబ్ది పోందుతున్న ప్రతి రైతు రైతు పట్టదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మీ గ్రామలోని రైతు వేదికలోని వ్యసాయ విస్తరరణ అధికారులను సంప్రదించి రైతు రిజస్ట్రీలో నమోదు చేసుకోవాలని డీఏవో రైతులకు సూచించారు.కార్యక్రమంలో మండల వ్యసాయ అధికారి లావణ్య,విస్తరణ అధికారులు ఎల్.రాజు,డి.రాఘవేంద్ర చారీ, ఎండి.సమీయుద్దీన్, జె.శ్రీహరి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నేడు మాడ్గులలో కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు సత్కార కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డిలు
- ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10): మాడ్గుల మండలంలో కాంగ్రెస్ మద్ధతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. స్థానిక వాసవీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సత్కార కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ మండలంలోని 34 గ్రామపంచాయతిలకు గాను డిసెంబర్ 17న 33 జి.పిలకు ఎన్నికలు జరుగగా 26 జి.పిల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలుపొందడం జరిగిందని, నల్లవారిపల్లి గ్రామపంచాయతిలో ఉమ్మడి అభ్యర్థి సర్పంచ్‌గా గెలుపొందినప్పటికి గ్రామాభివృద్ధిని కాంక్షించి ఆయన కూడ కాంగ్రెస్‌లో కలువడం జరిగిందని బికెఆర్ తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా మెజార్టీ స్థానాల్లో ఉపసర్పంచ్‌లు కాంగ్రెస్‌కు చెందినవారే ఎన్నిక కావడం జరిగిందని, కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు.



# సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 10)ః నూతన సంవత్సరం 2026 సగర సంఘం (ఉప్పర) ఆధ్వర్యంలో నూతన క్యాలెండ ర్ ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర సంఘం సామాజిక సేవలతో పాటు సంఘ ఐక్యతను పెంపోందించడానికి కీలక పాత్ర పోషిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్‌రామక్రిష్ణారెడ్డి, నార్సింగ్ వ్యవసాయ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, శ్రావణ్, సంతోష్, నాగరాల సర్పంచ్ మహదేవ్, వెంకటేశ్, దేవేందర్, శేఖర్, శ్రీనివాస్, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరు వెళ్ళేవారంతా జాగ్రత్తలు పాటించాలి : నందిగామ సి.ఐ ప్రసాద్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 10): సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో ఊర్లకు వెళ్ళే వారందరు విధిగా జాగ్రత్తలు పాటించాలని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కోరారు. ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు బలమైన తాళాలను వేసిఉంచడంతో పాటు నగదు, బంగారు, వెండి ఇతర విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, తమ ప్రయాణ వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఇంటి ప్రధాన ద్వారం వద్ద తెరలు ఉపయోగించి తాళాలు బయటకు కనిపించకుండా చూడాలని, టైమర్లు ఉపయోగించి లైట్లు కొంతసేపు వెలిగేలా ఏర్పాటుచేసుకోవాలని తెలిపారు. ఊర్లకు వెళ్ళే ముందు తమ ఇండ్లలో సాధ్యమైతే బంధువులు లేదా కుటుంబ మిత్రులను ఇంట్లో ఉండేలా చూసుకోవాలని, అంతేగాకుండ తమ పొరుగువారికి లేదా భద్రతా సిబ్బందికి, వాచ్‌మెన్‌కు సమాచారం ఇచ్చి నిఘా ఉంచమని కోరాలని వివరించారు. ప్రయాణ వివరాలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని, ఎవరైనా అనుమానస్పదంగా మీ ఇండ్ల మధ్య సంచరిస్తూ ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ పేర్కొన్నారు. వసతిగృహాల వార్డెన్లు, లాడ్జిల యజమానులు సరైన గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను ఉండనివ్వకూడదని, సీసీటీవీ, అలారమ్ వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో సరిచూసుకోవాలని సి.ఐ పేర్కొన్నారు. అదేవిధంగా తమ వాహనాలను సురక్షితమైన, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో పార్క్ చేయాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ ప్రసాద్ కోరారు. ఈ మేరకు పండుగ సెలవులకు ఊర్లకు వెళ్ళే వారికి ఆయన శనివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జాగ్రత్తలు వివరించారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరావాలి

★మండల కురుమ సంఘం అధ్యక్షులు అచ్చన పాండు



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 10):కందుకూరు మండలం ముచ్చర్లలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు భారిగా తరలిరావాలని కురుమ సంఘం మండలఅధ్యక్షులు అచ్చన పాండు పిలుపునిచ్చారు.శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు విగ్రహావిష్కరణకు కురుములు,అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సాధ మల్లారెడ్డికి 'స్వామి వివేకానంద సేవారత్న పురస్కారం'



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 10): కందుకూరు మండలం కొత్తగూడ మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డికి స్వామి వివేకానంద సేవారత్న పురస్కారం అందుకోనున్నారు.శనివారం మల్లారెడ్డి పత్రిక ప్రకటనలో తెలుపుతూ..సమాజ సేవా రంగాలలో విశిష్ట సేవలందించినందుకుగాను తెలంగాణ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో స్వామి వివేక నంద 164 వ జయంతిని పురస్కరించుకుని నేడు ఉదయం 8:30 గంటలకు నగరంలోని తార్నాకలో కార్యక్రమంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు పాల్గొని దేశ నిర్మాణంలో యువత సాధికారిత( వికసిత్ భారత్) అనే అశంపై ప్రసంగించనున్నారని మల్లారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రాజనారాయణ ముదిరాజ్,ప్రధానకార్యదర్శి ఎండి అక్తర్ అలీలు పాల్గొననున్నారని తెలిపారు.

# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో విద్యార్థులు.. పోలీసుల అవగాహన ర్యాలీ




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి, 10): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మేడ్చల్ డివిజన్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో విస్తృత స్థాయి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కిష్టాపూర్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, మేడ్చల్ లా అండ్ ఆర్డర్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులు, పాదచారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మధుసూదన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ అనివార్యమని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాల పాటన వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన ర్యాలీ రోడ్డు భద్రతపై ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించే దిశగా ఉపయోగపడిందని పోలీసు అధికారులు తెలిపారు.

# తెలంగాణ అండర్- 17 వాలీబాల్ జట్టు కోచ్‌గా గోపాల్ యాదవ్ – పూడూర్ గ్రామానికి గర్వకారణం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మేడ్చల్ జిల్లా పూడూర్ కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూర్ గ్రామానికి చెందిన ఇటబోయిన గోపాల్ యాదవ్ను తెలంగాణ రాష్ట్ర అండర్?17 వాలీబాల్ జట్టు కోచ్‌గా నియమించారు. ఈ నెల 17 నుంచి 19 వరకు కర్ణాటకలో నిర్వహించనున్న రాష్ట్రాల మధ్య అండర్?17 వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు పాల్గొననుండగా, జట్టు కోచ్‌గా గోపాల్ యాదవ్ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణారావు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకంతో పూడూర్ గ్రామానికి మంచి పేరు వచ్చిందని గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌ను గ్రామ నాయకులు, యువకులు అభినందించారు. కాగా, ఉమ్మడి మేడ్చల్ మండలంలో ఉత్తమ వాలీబాల్ క్రీడాకారుడిగా పేరుగాంచిన గోపాల్ యాదవ్ 2012లో అండర్?17 రంగారెడ్డి జిల్లా జట్టు సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారు. 2014 నుంచి 2016 వరకు యూత్ నేషనల్ క్రీడాకారుడిగా, 2017 నుంచి 2019 వరకు జేఎన్‌టీయూహెచ్ జట్టు తరపున పోటీల్లో పాల్గొన్నారు. 2020లో జాతీయ స్థాయి టోర్నీల్లో, 2022లో సీనియర్ అంతర్ జిల్లా పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అలాగే 2021 నుంచి 2023 వరకు మైసమ్మగూడలోని ఎమ్మార్‌ఐటీఎస్ కళాశాలలో శారీరక విద్య ఉపాధ్యాయుడిగా (పీడీ) సేవలందించారు. గత సంవత్సరం 2025లో రంగారెడ్డి జిల్లా సీనియర్ అంతర్ జిల్లా మహిళల వాలీబాల్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. తాజాగా రాష్ట్ర అండర్- 17 జట్టు కోచ్‌గా ఎంపిక కావడం ఆయన క్రీడా జీవితంలో మరో కీలక మైలురాయిగా నిలిచిందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.

# త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం..: సర్పంచ్ సత్యమ్మ వెంకటేష్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 10):గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని కామునిపల్లి సర్పంచ్ సత్యమ్మ వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కామునిపల్లిలోనీ ఎస్సీ కాలనీలో నూతన బోరు మోటర్ ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా బీసీ కాలనీలో బోరు మోటారు రిపేరు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రకాష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, విష్ణువర్ధన్, రఘునాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, మొగులయ్య, నరసింహులు, చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ జిహెచ్ఎంసి డివిజన్ నేతలతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భేటీ

**రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలి ఎమ్మెల్యే పిలుపు..**





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్లో జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ డివిజన్‌కు చెందిన ముఖ్య నేతలతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కీలక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ఏర్పడిన తర్వాత స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి స్పష్టమైన కార్యాచరణ రూపకల్పన చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమిష్టి పోరాటమే విజయ మార్గం మని నాయకులు, కార్యకర్తలకు దిశాదశను నిర్దేశిస్తూ, సమిష్టి పోరాటంతో ముందుకు సాగితేనే ఆశించిన ఫలితం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను అవగాహన చేసుకుని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విజయంపై ధీమా వ్యక్తం చేస్తూ రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించి విజయఢంకా మోగిస్తాం అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో, పద్ధతిగా ఎన్నికల బరిలోకి దిగితే విజయం తప్పదని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ డివిజన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచవటి విఘ్నేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ...



మేడ్చల్ డెస్క్, మేజర్ న్యూస్(జనవరి 10)ః గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలోని శ్రీ శ్రీ శ్రీ పంచవటి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మణిరామ్ నాయక్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పంచవటి విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచవటి కాలనీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఆలయ కమిటీ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, టి. ముక్తేశ్వర్ రెడ్డి, కోశాధికారి డి. వాసుదేవమూర్తి, సలహాదారులు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి వి. పాపిరెడ్డి, ఎన్. గోపాల్ రెడ్డి, సలహాదారులు ఓ. వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షులుపి. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు వీరేశం, శ్రీశైలం, చిన్నం నాయుడు, శ్రీకాంత్, అర్చకులు శరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఇద్దరు కార్మికులకు గాయాలు

★ మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘటన





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : విద్యుదాఘాతంతో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలైన ఘటన శనివారం మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన సాతిరి త్రీశూల్, నవీన్ అనే కార్మికులు శనివారం మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్లంబర్ పనిచేయడానికి వచ్చారు. భవనంపై నీటి ట్యాంక్ బిగిస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న 33 కేవీ విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యారు. గమనించిన తోటి కార్మికులు వెంటనే ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ హస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నగరంలోని నిమ్స్ హస్పటల్‌కు తరలించారు.

## డ్రగ్స్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన విద్యార్థి

## నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలనే సదుద్దేశంతో, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బిఆర్ఎస్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మియాపూర్ త్రివేణి స్కూల్ సమీపంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంపై అనుమతి లేదనే నెపంతో కేసులు నమోదు చేయడం అత్యంత అన్యాయం ప్రజాస్వామ్య విరుద్ధమని బిఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. సామాజిక బాధ్యతతో, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చైతన్యం కల్పించిన విద్యార్థి నాయకుడు రాజుపై కేసు నమోదు చేయడం దుర్మార్గపు చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై మియాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలు తెలుసుకున్నామని, రాజుకు కావలసిన న్యాయపరమైన సహాయాన్ని పార్టీ తరఫున అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలన పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తూనే, మరోవైపు అదే లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలు చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శ్రీకాంత్ విమర్శించారు.



# ఏకశీలనగర్‌లో ప్లాట్ ఓనర్స్,భూ యజమానుల మధ్య ఘర్షణ...

★పలువురికి గాయాలు.. మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు కేసు బదిలీ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10) : పోచారం డివిజన్ పరిధిలోని కొర్రెముల ఏకశీలనగర్‌లో శనివారం ప్లాట్ ఓనర్స్, భూ యజమాని వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన పలువురికి గాయాలయ్యాయి. శుక్రవారం ఏకశీలనగర్‌లో స్పాట్ ఇన్స్పెక్షన్ కోసం వచ్చిన అధికారులను ప్లాట్ ఓనర్స్ అడ్డుకుని నిరసన వ్యక్తం చేయగా, చివరకు అధికారులు పరిశీలన చేపట్టారు. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే ప్లాట్ ఓనర్స్ వెంచర్‌లో జేసీబీలతో రోడ్లను చదును చేస్తుండగా భూ యజమాని వెంకటేష్ వర్గీయులు అడ్డుకున్నారు. పట్టాభూమిలో జేసీబీలతో ఎలా చదును చేస్తారని ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో ఇరువర్గాలు కట్టెలతో పరస్పరం దాడి చేసుకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తాము కాపాలాగా ఉన్న హర్ష కన్స్ట్రక్షన్ సంస్థ భూమి సర్వే నంబర్లు 739, 740, 741, 742లలోకి కొందరు జేసీబీలతో ప్రవేశించి రోడ్ల కోసం చదును చేస్తున్నారని ఆ సంస్థ సెక్యూరిటీ గార్డులు భాను, రాజశేఖరరెడ్డి, భాస్కర్‌లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పాట్ ఇన్స్పెక్షన్ చేసిన మరుసటి రోజే కావాలని తమ భూమిలోకి చొరబడి ఘర్షణకు దిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటన జరిగిన ప్రాంతం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని, కేసును అక్కడికి బదిలీ చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజు వర్మ తెలిపారు.



# మేడ్చల్ మున్సిపాలిటీల్లో హస్తం క్లీన్‌స్వీప్ ఖాయం

▶▶ ప్రజా పాలన సంక్షేమమే గెలుపు మంత్రం: తోటకూర వజ్రెష్ యాదవ్ ▶▶ మల్లారెడ్డి అధికారంలో మౌనం ప్రతిపక్షంలో డ్రామాజోకర్ ▶▶ మాటలు –బ్రోకర్ చేష్టలతో ప్రజలను మోసం చేయలేరు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలను పూర్తిగా కైవసం చేసుకుని హస్తం జెండాను ఎగుర వేస్తామని తోటకూర వజ్రెష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలనతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న కాం గ్రెస్‌కే ఈ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు వస్తుందని స్పష్టం చేశారు.గత రెండేళ్లుగా అమలవుతున్న ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, సంక్షేమ పథకాలు అర్హులందరికీ సకాలంలో అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు.జిల్లాలోని ఆలియాబాద్, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల్లో ఉన్న మొత్తం 68 వార్డుల్లో మెజారిటీ స్థానాలు సాధించి, అన్ని చైర్మన్ పీఠాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు పూర్తిగా తమవైపే ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

అధికారంలో నిశ్శబ్దం– ఇప్పుడు నాటకాలు:

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై వజ్రెష్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలపై నోరు మెదపని వారు, అధికారానికి దూరమైన తర్వాత నాటకాలు చేయడం విడ్డూరమన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకుండా జోకర్ మాటలు, బ్రోకర్ చేష్టలే చేస్తున్నారని మండిపడ్డారు.గత పదేళ్ల పాలనలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ అంశంపై మాట్లాడని వారు, ఇప్పుడు విమర్శలు చేయడం 'దయ్యాలు వేదాలు వల్లించినట్లే' ఉందని వ్యాఖ్యానించారు.కబ్జాల ఆరోపణలకు సమాధానం చెప్పి ఓట్లు అడగాలిప్రజల ఓట్లతో గెలిచినప్పటికీ ప్రజలను పట్టించుకోని వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతాడో చెప్పాలని ప్రశ్నించారు. వ్యాపార లాభాల కోసం చెరువుల భూములు, గిరిజనుల భూములు, దేవాలయాల భూములపై జరిగిన కబ్జాల ఆరోపణలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గత మున్సిపల్ ఎన్నికల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి వందల కోట్ల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ తరఫున పోటీ చేయాలనుకునే ఆశావాహులు మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు సమీపంలోనే ఉందని తోటకూర వజ్రెష్ యాదవ్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలి

## ముఖ్య నాయకుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 10) : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మున్సిపల్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందినట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో పనిచేసిన విధంగా మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, ఎల్బీనగర్ ఇంచార్జి మధుయాష్కిగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ అనితారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్‌భరత్,రాష్ట్ర స్పోక్ పర్సన్ గౌరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అస్థిత్వాన్ని కాపాడాలి

ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యేను కోరిన సేవ్ టీచర్ యూనియన్ ప్రతినిధులు



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 10) : జిల్లా అస్థిత్వాన్ని కాపాడలని కోరుతూ శనివారం సేవ్ టీచర్స్ సంఘం ప్రతినిధులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వినతి చేసిన వారిలో సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొడ్డు రవి,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మధుకర్‌రెడ్డి, తలారి సురేష జిల్లా ప్రధాన క ఆర్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, ఇబ్రహీపట్నం మండల కార్యదర్శి బర్తల బాషయ్య, కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, యాచారం మండల అద్యక్షుడు ముచర్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వనం భాస్కర్, తలకొండపల్లి మంల ప్రధాన కార్యదర్శి బండికంటి అరుణ్‌కుమార్, సేవ్ రంగారెడ్డి జిల్లా నిరుద్యోగ ప్రతినిధి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 10) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రతిభ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని శనివారం కమిషనర్ శంకర్ కు కాలనీవాసులు నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లేకపోవడంతో మురికి నీళ్లు రోడ్డు పైకి రావడంతో తాము పందులు, దోమలతో, ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో డ్రైనేజ్ పైప్ లైన్ సగం వరకు వేసి వదిలివేయడంతో సమస్య ఉత్పన్నం అయిందని వారు వివరించారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు అవ్వారి శివలింగం, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకులు గుండ్రాతి కుమార్ గౌడ్,ఎమ్ డి గౌస్, గుద్దేటి శివ, పున్న వెంకటేష్, బావండ్ల ఈశ్వరయ్య, సురేష్ బాబు, రాజేందర్ బాలకృష్ణ,మహేష్ పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి : సర్పంచ్ సరికొండ పాండు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 10): క్రీడలు స్నేహభావంతో పాటు, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం కందుకూరు ప్రిమియర్ లీగ్ సీజన్–7ను సర్పంచ్, ఉపసర్పంచ్ సౌడపు మమతవెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత చెడు మార్గంలో వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలు కలుగుతాయని తెలిపారు. క్రీడాకారులకు తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే జయేందర్ ముదిరాజ్, నిమ్మ రాజశేఖర్‌రడ్డి, కందడి నర్సింహ, మోటి రమేష్, సుదర్శన్, గాదే రవిందర్, తాళ్ళ కార్తిక్,టంకరి ఉమాకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు గాదే కుమార్, సురసాని చందు, రాయికంటి శేఖర్,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఐబియస్ హైదరాబాద్‌లో'త్రిష్ణ 2026 ఘన ప్రారంభం




శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 9) ఐ సి ఎఫ్ ఏ ఐ బిజినెస్ స్కూల్ (IBS), హైదరాబాద్ తమ వార్షిక మేనేజ్మెంట్ మరియు సాంస్కృతిక ఉత్సవమైన త్రిష్ణ 2k26 ను పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, స్పాన్సర్లు మరియు విద్యార్థుల విశిష్ట భాగస్వామ్యంతో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మరియు దీదీ ప్రధాన స్పాన్సర్లుగా నిర్వహించగా, అభిరూపా కన్స్ట్రక్షన్స్ సహకారంతో, లివి కేఫ్ అండ్ కిచెన్ శక్తివంతంగా మద్దతు అందించింది.

ఈ ప్రారంభోత్సవం ఆవిష్కరణ, లక్ష్యం మరియు ప్రభావాన్ని ప్రతిబింబిస్తూ, అనుభవాత్మక విద్య మరియు నాయకత్వ అభివృద్ధిపై IBS హైదరాబాద్ నిబద్ధతను చాటింది. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, సంస్థాధికారులు మరియు కార్పొరేట్ ప్రతినిధులు పాల్గొని, పరిశ్రమ--విద్యాసంస్థల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని హైలైట్ చేశారు.

కార్యక్రమం అతిథులు, అసోసియేట్ డీన్స్, ఏరియా కోఆర్డినేటర్లు, క్లబ్ మెంటర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థి సమాజానికి ఘన స్వాగతంతో ప్రారంభమైంది. IBS డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటగోపాల్ రావు గారి నిరంతర మార్గదర్శకత్వం మరియు ICFAI యాజమాన్యపు అచంచలమైన మద్దతును నిర్వాహకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలతో గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ రాజశేఖర్ తోట, ఎడిట్ వన్ జీఎం బిహెచ్ సంస్థ సహ-వ్యవస్థాపకుడు మరియు సీటీవో, బ్లాక్చెయిన్ సెక్యూరిటీ, వెబ్3 ఆడిటింగ్ సొల్యూషన్స్ మరియు సాంకేతిక ఆవిష్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏ ఎల్, ఎం ఎల్ మరియు బ్లాక్చెయిన్ రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన, సామాజిక ఆవిష్కరణలు మరియు సాంకేతిక సాధికారత రంగాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి శ్రీ నీల్ రత్న, డిప్యూటీ జనరల్ మేనేజర్, బి ఎన్ వై మై నుంచి శ్రీ ఆర్. జోయెల్లాన్ ఆంద్రూ ఫెర్నాండెస్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ -- ఫండ్ అకౌంటింగ్; బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి శ్రీ రోహిత్ కుమార్ విజయ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. అలాగే, అభిరూపా కన్స్ట్రక్షన్స్ నుంచి శ్రీమతి ఎం. అనిత, శ్రీ ఎం. లక్ష్మీనారాయణ, శ్రీ జే. భాస్కర్ రావు (డైరెక్టర్లు) ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సాంప్రదాయ దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, అనంతరం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రొఫెసర్ మాధవి గరికపర్తి, స్టూడెంట్ ఆక్టివిటీస్ కోఆర్డినేటర్, IBS హైదరాబాద్, త్రిష్ణ 2K26 యొక్క దృష్టి, విస్తృతి మరియు విద్యార్థులకు లభించే అనుభవాత్మక అభ్యాస అవకాశాలను వివరించారు.

## పరిశ్రమలు--విద్యాసంస్థల నుంచి విశేష మద్దతు






ప్రారంభోత్సవంలో త్రిష్ణ 2K26 జెండా ఆవిష్కరణ మరియు సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మరియు గౌరవ అతిథులను సత్కరించారు. అదేవిధంగా, IFHE లోని నాయకత్వం మరియు జాతీయ నిర్మాణ క్లబ్ అయిన క్లబ్ సంకల్ప్ వార్షిక మ్యాగజైన్ 'పహెల్ల 10వ సంచికను ఆవిష్కరించారు.

"ది న్యూ లీడర్షిప్ కోడ్ అనే థీమ్తో రూపొందిన ఈ సంచిక, ఆధునిక నాయకత్వ విలువలను ప్రతిబింబిస్తుంది.కార్పొరేట్ ప్రతినిధులు విద్యార్థి నిర్వాహకుల ఉత్సాహం, వృత్తిపరమైన దృక్పథం మరియు సమర్థవంతమైన నిర్వహణను ప్రశంసించారు. కార్యక్రమాల ప్రణాళిక మరియు అమలు IBS హైదరాబాద్లో ఉన్న ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమని వారు తెలిపారు. స్పాన్సర్లు, అధ్యాపకులు, మీడియా ప్రతినిధులు మరియు విద్యార్థుల సమిష్టి కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. త్రిష్ణ 2k26 మేనేజ్మెంట్ నైపుణ్యం, సాంస్కృతిక వ్యక్తీకరణ మరియు నాయకత్వ వికాసాన్ని కలిపిన ఉత్సాహభరిత వేదికగా నిలవనుంది.

## సర్దార్ పటేల్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సర్దార్ పటేల్ నగర్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగలు ఇటీవల అపహరణకు గురైన ఘటన నేపథ్యంలో, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన చోరీ ఘటన తీరుపై ఆలయ అసోసియేషన్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి భంగం కలిగించే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆలయ పూజారులు బండి రమేష్ కి ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ భద్రత, సీసీ కెమెరాలు, పోలీస్ నిఘా వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి, లక్ష్మయ్య, సాయిబాబా చౌదరి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, గంధం రాజు, కొప్పిసెట్టి దినేష్, పిడికిలి గోపాల్ చౌదరి, మధు, రాజు పటేల్, కిట్టు, వినయ్ ముదిరాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

### కార్పొరేటర్ రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ శ్యాంల రాజ్యలక్ష్మి అన్నారు.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయనగర్ లో రూ 16 లక్షల అంచనా వ్యయంతో నూత నంగా చేపట్టబోయే రోడ్ పనులను ఆమె శుక్రవారం ప్రారం భించారు. అదే విధంగా దీన్ దయాల్ నగర్ లో స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో రూ 6 లక్షల వ్యయంతో సీని యర్ సిటిజన్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల తన పదవీ కాలంలో తన శక్తి మేర వినాయక్ నగర్ డివిజన్ ను శరవేగంగా అభి వృద్ధి చేశానని స్పష్టం చేశారు. పలు కాలనీలలో అభివృ ద్ధి పనులు పూర్తి అయ్యాయని, కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతు న్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అపరిష్కృతంగా మిగి లిన పనులను పూర్తి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమాలలో ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ అధ్యక్షులు బాబురావుగౌడ్, కాలనీ వాసులు రాజేష్, తిప్పరెడ్డి, లలిత, ఉష కిరణ్,పుష్ప,బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయిసురేష్, జగదీష్, శృకేష్, రమేష్, శ్రీని వాస్, గురువయ్య, దీన్ దయాల్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉపేందర్, కార్యదర్శి నర్సింగ్ రావు, జగదీష్, సురేష్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయిసురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# భాష నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి

## - ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ( ఎల్టా ) ఆధ్వర్యంలో ఆంగ్ల ప్రతిభా పోటీలు




నల్లగొండ మేజర్ న్యూస్: ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ( ఎల్టా ) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆంగ్ల ప్రతిభా పోటీలు స్థానిక డైట్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు భాషా నైపుణ్యాలు అభివృద్ధిపరిచే కార్యక్రమంలో భాగంగా ఒలింపియాడ్ మరియు ఎద్యు టాక్ అంశాలలో నిర్వహించిన పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 24వ తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించబోయే పోటీలకు ఎంపికయ్యారు. విజేతలకు ప్రశంసా పత్రాలు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.నర్సింహ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్టా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె. నరేందర్ రెడ్డి,నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎం.డి. అబ్బాస్ అలీ, శ్రీ కే.బాలరాజు, ఉపాధ్యక్షులు వి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శ్రీ ఎం. అనిల్ కుమార్, కోశాధికారి శ్రీ ఏ.రాధాకిషన్, శ్రీ ఎన్. విష్ణు , శ్రీ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని, విజేతలను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజేతల వివరాలు:

ఒలంపియాడ్ మరియు ఎడ్యుటాక్ సీనియర్స్ విభాగం వివరాలు:

1. అమతుల్ షమీ ఫైజా, జెడ్పిహెచ్ఎస్( గర్ల్స్) దేవరకొండ.
2. ఎ.గణేష్, స్కూల్ జడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి సాగర్.
3. ఎస్.కె. ముజక్కిర్, మోడల్ స్కూల్,తుంగపహాడ్.
4. కె.నవీన, మోడల్ స్కూల్, కనగల్లు.

జూనియర్స్ విభాగం:

1. జి.వినీల, జడ్పిహెచ్ఎస్ నకిరేకల్. 2. వి.దర్శిష్ భార్గవ్, మోడల్ స్కూల్, వల్లాల. 3. ఎస్ కె షఫియా, జెడ్పిహెచ్ఎస్ కొండమల్లేపల్లి.
4. ఎ.రేణుక, మోడల్ స్కూల్ కనగల్లు.



# డబిల్ గుడా ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన అందెల శ్రీరాములుయాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 10): మండలంలోని డబిల్ గుడా గ్రామంలో శనివారం సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య ఆధ్వర్యంలో డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని అన్నారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి , మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిట వరం

★బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో నర్సాయపల్లి సర్పంచ్ కొత్త జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10): అనుకోని విధంగా అపాయాలకు గురైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని మాడ్గుల మండలం నర్సాయపల్లి సర్పంచ్ కొత్త జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ లు అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది పేదలకు రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల వైద్య ఖర్చులను మంజూరుచేయడం జరుగుతున్నట్లు వారు వివరించారు. ఈ మేరకు నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి బుచ్చమ్మ, కడారి కనుకమ్మ, కడారి రాములు గతకొన్నిరోజుల కిందట అనారోగ్యానికి గురై హైద్రాబాద్‌లో వైద్య చికిత్సలు పొందారు. వారికి ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు మంజూరుచేయించాలని ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి విన్నపించగా ఆయన సహకారంతో కడారి బుచ్చమ్మ 32వేల రూపాయలు, కడారి కనుకమ్మకు 27వేల రూపాయలు, కడారి రాములుకు 26 వేల రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం మంజూరుచేసినట్లు సర్పంచ్, మాజీ ఎంపిటిసి దంపతులు వివరించారు. ఈ మేరకు శనివారం గ్రామస్థులు, నాయకులతో కలిసి బాధిత కుటుంబీకులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి పాండుగౌడ్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు కడారి జంగయ్య యాదవ్, కడారి నిరంజన్, కడారి హనుమంతు, కొత్త గౌతం గౌడ్, యాలాద్రి , సిగ వెంకటయ్య, దర్శనం ప్రసాద్, తోలు రాములు, తోలు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం... ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి

కాశిరెడ్డిగూడ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 10 ) పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని అన్నారం సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డిగూడ, చింతగూడ గ్రామాల సర్పంచులు రామలింగంయాదవ్, నరేష్‌లు హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ వార్డుల సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డిగూడ గ్రామ ఉప సర్పంచ్ శ్రీశైలంయాదవ్, మాజీ సర్పంచ్ దీనాశంకర్‌యాదవ్, అంగన్వాడీ టీచర్ హేమలత, రజిత, ఆశావర్కర్ సుదర్శనమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బి.నర్సింహారెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల ప్రెసిడెంట్ నందీశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి :అత్తెల్లి అనంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) : ఆర్అండ్‌బి(రోడ్లు-భవనాలు) చేవెళ్ల డివిజన కార్యాలయాన్ని చేవెళ్ల పట్టణంలోనే ఏర్పాటు చేయాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.... చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన ఆర్అండ్‌బి కార్యాలయం కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చేవెళ్లలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండేళ్ల క్రితమే రూ.4.50కోట్లను మంజూరు చేసినప్పటికి ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. చేవెళ్లలోని ఆర్అండ్‌బి అతిథి గృహం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో దానిస్థానంలో కొత్త భవనం నిర్మించేందుకు మరో రూ.4.50కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిన, ఆ పనులు కూడా చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మొత్తంగా రూ.9కోట్ల నిధులు మంజూరై ఉన్నప్పటికి అవి వృథాగా పడి ఉండటం ప్రజాధనానికి అన్యాయమన్నారు. నిధులు ఉన్నా ఎందుకు పనులు ప్రారంభించడం లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆర్అండ్‌బి డివిజన్ కార్యాలయం, అతిథి గృహ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆశోక్, చందు, శ్రీకాంత్‌రెడ్డి, గణేష్, జైసింహ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

★ నోములలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని కాంగ్రెస్ నాయకులు మోకిళ్ల విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు రవీందర్, ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, వార్డు సభ్యులు యంపల్ల తిరుమల్ రెడ్డి, పాశం శోభ, పల్లాటి జంగయ్య, దాసరి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంట కృష్ణ, వల్లూరి కవిత, సీనియర్ నాయకులు వల్లూరి ఆంజనేయులు, పల్లాటి యాదయ్య, మోకిళ్ల బుచ్చిరెడ్డి, పల్లాటి శ్రీనివాస్, కందకట్ల జైపాల్ రెడ్డి, పల్లాటి కుమార్, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మాదరమోని హరీష్, ఉపాధ్యక్షుడు ఐతరాజు రాజు, దీపక్, ప్రశాంత్, రాజేష్ యాదవ్, ఐతరాజు సాయి, చిమనమోని శ్రీకాంత్, లబ్ధిదారులు గంట రవీందర్, సిద్దన్నగారి త్రిపుర సుందరి, దండేట్కర్ సుశీల బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న దివంగత సూధిని 84వ జయంతి

– టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10): శాసనభ్యులుగా, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా విలువలతో కూడిన రాజకీయాలు నల్పి మాడ్గులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఉత్తమ పార్ల మెంటేరియన్ అవార్డు గ్రహిత, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 84వ జయంతి కార్యక్రమాన్ని ఈనెల 16న హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తిస్థల్ నందు నిర్వహించడం జరుగుతుందని మాడ్గుల మాజీ ఎంపిపి, తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సూధిని రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుండి దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రముఖులతో పాటు రాష్ట్ర ప్రముఖులు, సూధిని అభిమానులు హాజరై దివంగత సూధినికి పుష్పాంజలి ఘటించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి సూధిని అభిమానులు, పార్టీలకతీతంగా ప్రజలు, నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలిరావాలని సూధిని రాంరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఎస్‌జెఆర్ జయంతి కార్యక్రమ వివరాలు తెలిపారు.

# బీపీఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 10 ):శ్రీబీపీఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసంధర్భంగా విద్యార్థినీలు రంగు రంగుల రంగవల్లికలతో చూపరులను ఆకట్లుకున్నారు. ముగ్గులు సంస్కృతి సంప్రదాయాలకు నెలవు అని ఇంటి ముంగిట ముగ్గులు ఎంతో కలను తీసుకొస్తాయని పలువురు మాట్లాడారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థాయిల్లో రూ.2వే, 15వందలు, వెయ్యి రూపాయల నగదును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎల్కుర్తి నారాయణ, మలిపెద్ది శ్రీనివాసులు, పోలా శశిధర్, నాగరాజు, శివకార్తీక్, ఎంసాని శ్రీనివాసుల, పెద్ది రాంమోహన్, తాటి రామచంద్రుడు, పెండ్యాల నీరజ, వెంకటరమణ, జగదీష్, సత్యనారాయణ, యశ్వంత్, నీల రవీంధర్, నందకి షోర్, మాణిక్యం, నవీన్, శ్రీకాంత్, రంగరాజన్, అధ్యాపకులు మనివర్ధన్‌రెడ్డి, రమేష్, మల్లికార్జున్, విజయ్‌కుమార్, శ్రీకాంత్, రాజు, వెంటక్‌రెడ్డి, మచ్చంధర్, రాజు, సంగీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ వేణుగోపాల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 30): ప్యాబ్‌సిటీ మహేశ్వరం సబ్‌స్టేషన్‌లో మరమత్తుల పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ముచ్చర్ల సబ్‌స్టేషన్‌లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, కందుకూరు, నేదునూరు, జైత్వారం,పులిమామిడి 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మాత్రం సింగిల్ పేజ్ కరెంట్ ఉంటుందని తెలిపారు. ఆయా పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి హృదయ వైద్య శిక్షణ

హైదరాబాద్,, మేజర్ న్యూస్ ప్రతినిధి: హృదయ వైద్య రంగంలో తెలంగాణను జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక "ఫెలోస్ ఇండియా 2026" అధునాతన ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. జనవరి 9 నుంచి 11 వరకు నోవోటెల్ హైదరాబాదు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ మూడు రోజుల అకడమిక్ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖ హృదయ వైద్య నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగరం దేశంలోని యువ హృదయ వైద్యులకు అధునాతన శిక్షణ కేంద్రంగా మరోసారి నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల నుంచి కార్డియాలజీ ఫెలోస్ యువ కన్సల్టెంట్లు పాల్గొని, ఆధునిక హృదయ చికిత్సలపై లోతైన అవగాహన పొందారు. మూడు రోజుల పాటు జరిగిన శాస్త్రీయ సదస్సుల్లో క్లిష్టమైన కోరొనరీ యాంజియోప్లాస్టీలు, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్ చికిత్సలు, ఆధునిక వాల్వులర్ ప్రొసీజర్లు, కొత్త వైద్య పరికరాలు మరియు భవిష్యత్తు కార్డియాలజీపై ప్రత్యేక సెషన్లు నిర్వహిం చబడ్డాయి

# బడంగ్‌పేట్ డివిజన్‌లో శానిటేషన్ డ్రైవ్‌కు వేగం

## డీసీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ పర్యటన





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09): బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని శానిటేషన్ అన్ని డివిజన్లో వేగవంతంగా నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో శానిటేషన్ పనులను మరింత పటిష్టంగా అమలు చేయాలనే లక్ష్యంతో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు (డీసీ) ఆధ్వర్యంలో విస్తృత స్థాయి శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ స్వయంగా పర్యటించి పనుల తీరును పరిశీలించారు. బడంగ్‌పేట్ డివిజన్‌లోని పలు వార్డుల్లో పారిశుధ్య పరిస్థితులు, చెత్త సేకరణ, డ్రైయిన్ల శుభ్రత, దోమల నివారణ చర్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలిని తెలిపారు. ముఖ్యంగా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక దృష్టి

ఈ సందర్భంగా ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సక్రమ నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలిని, వారు తెలుపార. ఇళ్లలో, కార్యాలయాల్లో ఉపయోగం లేని ఎలక్ట్రానిక్ వస్తువులను చెత్తలో కలపకుండా ప్రత్యేకంగా సేకరించాల్సిన అవసరాన్ని అధికారులు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ-వేస్ట్‌లోకి వచ్చే పెద్ద ఎలక్ట్రానిక్ పరికరాలు ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ మొదలైనవి, చిన్న గృహోపకరణాలు ఐటీ ? టెలికాం పరికరాలు వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ టీవీ, మొబైల్, కంప్యూటర్ మొదలైనవి, ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలు

ఈ-వేస్ట్‌ను నిర్ణీత తేదీల్లో ప్రత్యేకంగా సేకరించి శాస్త్రీయంగా నిర్వాహణ చేస్తామని అధికారులకు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఈ ( ఎస్ డబ్ల్యూ ఎం), ఏఈలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్వైజర్లు, ఈఈలు, ఇతర శాఖల అధికారులు, సర్కిల్ మేనేజర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొని సమన్వయంతో పనులు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను నమోదు చేసి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు సిబ్బంది తీసుకోవాలన్నారు. ప్రజల సహకారం కీలకం

శానిటేషన్ డ్రైవ్ విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. చెత్తను వేరు వేరు గా ఇవ్వడం, ఈ-వేస్ట్‌ను ప్రత్యేకంగా అందించడం, పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన బడంగ్‌పేట్ ను నిర్మిద్దామని, జోనల్ కమిషనర్ తో పాటు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అన్ని డివిజన్లో ఉన్న కాలనీల ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

# మీర్ పేట్‌లో విషాద ఘటన

- భర్త వేధింపుల ఆరోపణల మధ్య యువతి ఆత్మహత్య 11 నెలల పసికందు మృతి
- విషం తీసుకున్న మహిళ ఆస్పత్రిలో చికిత్స..



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09): మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లావ్, హస్తినాపురం ప్రాంతంలో చోటుచేసుకున్న విషాద ఘటన కలకలం రేపింది. తేదీ 09-01-2026 నాడు ఫిర్యాదుదారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మీర్ పేట్ ఎస్ హెచ్ శంకర్ కుమార్ నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం... సుష్మిత (27), తండ్రి కృష్ణ రెడ్డి, తన నివాసంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. అదే సమయంలో ఆమె 11 నెలల కుమారుడు ఆశ్వాంత్ నందన్ రెడ్డికి గుర్తు తెలియని విషం ఇవ్వడం వల్ల పసికందు మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనలో సుస్మిత తల్లి లలిత (45) గుర్తు తెలియని విషం తీసుకోవడంతో ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. భర్తపై తీవ్ర ఆరోపణలు సుష్మిత భర్త యశ్వంత్ రెడ్డి నుంచి జరుగుతున్న వేధింపులే ఈ దారుణానికి కారణమని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, భర్త పాత్రపై ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. పోస్టుమార్టం, ఆధారాల సేకరణ ఘటన స్థలాన్ని పోలీసులు సీజ్ చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వాంగ్మూలాలు నమోదు చేస్తూ, వైద్య నివేదికలు, ఫోరెన్సిక్ ఆధారాల ఆధారంగా కేసును విచారిస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని, పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని మీర్ పేట్ పోలీసులు స్పష్టం చేశారు.

# అభివృద్ధి కొనసాగాలంటే సమన్వయం అవసరం

- ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి..
- మీర్ పేట్ జిహెచ్ఎంసి డివిజన్ నేతలతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం
- నిలిచిపోయిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి అధికారులకు ఆదేశం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09):మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీర్ పేట్ జిహెచ్ఎంసి డివిజన్‌కు చెందిన ముఖ్య నేతలతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీర్ పేట్ ప్రాంతంలో ఇప్పటికే విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అయితే మధ్యలో నిలిచిపోయిన ఎస్ఎన్‌డీపీ నాలా పనులు, అలాగే ఇంకా పూర్తి కాకుండా ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ వెంటనే పునఃప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రతి కార్యకర్తలకు అభివృద్ధి కొనసాగాలంటే సమన్వయం అవసరం అని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతం చేయాలని, అధికారులూప్రజాప్రతినిధులూసమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి పనిలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలినీ బి ఆర్ఎస్ కార్యకర్తలకు, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవి వచ్చినా సమిష్టి పోరాటంతో విజయం మనదేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలకు దిశాదశను నిర్దేశిస్తూ ప్రజల్లోకి వెళ్లి మరింత బలంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు, మీర్ పేట్ డివిజన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లెలగూడలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09):మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ మీర్ పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్లో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం భక్తుల నడుమ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింతగా పెంపొందాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒక్కటిగా కలిపి ధార్మిక విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు ఇరుముడి పూజ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ పరిసరాలు శబరిమల జయఘోషలతో, అయ్యప్ప నామస్మరణతో మార్మోగాయి. ఈ పూజా మహోత్సవంలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ, బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వీరకర్ణ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులురాఘవేందర్ ముదిరాజ్, మనీష్ ముదిరాజ్, జెడి పవన్, అయ్యప్పమాలధారులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారస్‌తో వచ్చిన చెక్కుల పంపిణీ

**- సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు అందజేసిన ఉమ్మడి మండల నాయకులు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:9): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు వచ్చిన ఫండ్ సంబంధిత లబ్ధిదారులకు ఈ రోజు ఉమ్మడి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెక్కుల పంపిణీ చేశారు అని బాబు రావు తెలిపారు. చౌదరి గూడెం మండల ము లోని వనంపల్లి గ్రామానికి చెందిన వనం చెన్నమ్మ, ముష్టి పల్లి గ్రామానికి చెందిన కన్ననగరాజు, ఇంద్రా నగర్ గ్రామానికి చెందిన ఈ. శంకర్, ఎదిర తోక యాదగిరి, తుంపల్లీ కి చెందిన వడ్డే పెంటయ్య, వీరన్న పెట్ కు చెందిన మంగలి నర్సమ్మ, లకు మంజూరైన చెక్కులను మాజీ జడ్పీటిసి రాములు, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, ఇంద్రా నగర్ అక్రమ్, రవీందర్ రెడ్డి, కొనేరి నర్సింగ్ రావు, వచ్యా తండా సర్పంచ్ రవీందర్, ఎదిర సర్పంచ్ దొడ్ల విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, సుమలత వెంకట్ రాములు, జంగయ్య, పిట్ట రమేశ్, గుడిసె బాల్ రాజు, శివ కుమార్, జబ్బార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.